రేపు ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



- కేపీహెచ్‌బీ ఏడో ఫేజ్ జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో నిర్వహణ

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏబీఎన్, ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ఈ నెల 5న ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. భావితరాలకు ముగ్గులను పరిచయం చేయాలన్న ఉద్దేశంతో కేపీహెచ్‌బీ ఏడో ఫేజ్ జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు పోటీలు జరుగుతాయి. 18 సంవత్సరాలు పైబడిన యువతులు, మహిళలు పాల్గొనవచ్చు. ముగ్గు వేయాలనుకుంటున్న వారు అందుకు అవసరమైన ముగ్గులు, రంగులు, గొబ్బెమ్మలు తదితర సామగ్రి వారే తెచ్చుకోవాలి. ఉదయం 9 గంటల నుంచి పేర్లు నమోదు కార్యక్రమం ఉంటుంది. విజేతలకు ప్రథమ బహుమతి రూ.6 వేలు, ద్వితీయ బహుమతి రూ.4 వేలు, తృతీయ బహుమతి రూ.3 వేల చొప్పున నగదుతో పాటు ముగ్గు వేసిన ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు ఉంటాయి. మరిన్ని వివరాలకు 9985411022, 9700637537లో సంప్రదించవచ్చు.



నెహ్రూ విగ్రహం ఎదుట ప్లకార్డులను ప్రదర్శిస్తున్న కాంట్రాక్ట్ టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు

కాంట్రాక్ట్ టీచర్లకు పే స్కేల్ అమలు చేయాలి

ఆల్ యూనివర్సిటీస్ కోఆర్డినేషన్ కమిటీ డిమాండ్

హైదరాబాద్ సిటీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు బేసిక్ పే, హెచ్‌ఆర్ఏ, వార్షిక ఇంక్రిమెంట్‌తో కూడిన వేతన పే స్కేల్‌ను అమలు చేయాలని ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం జేఎన్‌టీయూలో జరిగిన సమన్వయ సమావేశం అనంతరం నెహ్రూ విగ్రహం వద్ద తమ డిమాండ్లతో కూడిన ప్లకార్డులను కమిటీ సభ్యులు ప్రదర్శించారు. విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్టు అధ్యాపకుల హక్కులను కాపాడాలని, ఉద్యోగ భద్రతను మెరుగుపరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాకే విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక ఖాళీల భర్తీని చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యారంగం అభివృద్ధి పథంలో ఉండాలంటే, అధ్యాపకుల ఆర్థిక స్థిరత్వం ముఖ్యమైన అంశమని పేర్కొన్నారు. సమావేశంలో కాంట్రాక్టు టీచర్స్ కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు నవీన్‌కుమార్, దశరథం, రమేష్, సి.హెచ్.కల్యాణి, యం.భవానీ, బి.వెంకన్న, కె.వెంకటేశ్వర్‌రెడ్డి, అజయ్ కుమార్, కోటయ్య, పి.రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయండి



కొత్తపల్లి ముత్తు

- కూకట్‌పల్లి పీఎస్ ఎస్‌హెచ్‌వో కొత్తపల్లి ముత్తు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వారు వెంటనే పోలీసులను సంప్రదిస్తే న్యాయం చేస్తామని కూకట్‌పల్లి ఎస్‌హెచ్‌వో కొత్తపల్లి ముత్తు తెలిపారు. రూ.1.5 లక్షల వరకు ఆన్‌లైన్‌లో పోగొట్టుకుంటే ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలను ఛేదించేందుకు పోలీసులు ఎల్లప్పుడూ బాధితులవైపు ఉంటారని గుర్తుంచుకోవాలన్నారు. పరువు పోతుందని ఏ మాత్రం చింతించవద్దని, ఫిర్యాదులు స్వీకరించి న్యాయం చేసే దిశగా ప్రయత్నం చేస్తామని భరోసా కల్పించారు. సైబరాబాద్ సీపీ, బాలానగర్ డీసీపీ ఆదేశాల మేరకు ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రూ.1.5 లక్షల కంటే ఎక్కువ ఆర్థిక నష్టం జరిగి ఉంటే గచ్చిబౌలిలోని సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాల్సి ఉంటుందన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

అల్లాపూర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేసీఆర్ నగర్‌లో రూ.40 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ సబీహా బేగం జీహెచ్ఎంసీ ఏఈ రంజిత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వినాయకరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో డివిజన్‌లోని అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గుత్తేదారు, అధికారులకు ఆమె సూచించారు.

పార్కు పనులు..



బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-2, 3 మధ్యలో ఉన్న నేతాజీ పార్కు పనులను ఏఈ శ్రీనివాస్, స్థానికులతో కలిసి మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు పరిశీలించారు.

- కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి)

నూతన సంవత్సర శుభాకాంక్షలు



టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను గాంధీ భవన్‌లో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

- కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి)

క్యాలెండర్ ఆవిష్కరణ



నందమూరి సుహాసిని యువసేన ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం టీటీడీపీ ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు హరి సురేష్‌బాబు, నాయకులు బాచిన సుబ్బారావు, టీవీ రావు, ఆలపాటి సత్యనారాయణ, ఆంజనేయులు, చందర్‌రావు, శ్రీనివాసరావు, వీరబాబు, ఆలం శివ తదితరులు పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి)

గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యం

హైదరాబాద్ సిటీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని సర్దార్ పటేల్‌నగర్‌లో నిర్మాణంలో ఉన్న ఓ భవనం సంపులో గుర్తు తెలియని యువకుడి మృతదేహం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం వచ్చిన సమాచారం ప్రకారంగా నిర్మాణంలో ఉన్న భవనాన్ని పరిశీలించి సంపులో ఉన్న మృతదేహాన్ని బయటకు తీశారు. భవనంలోకి దొంగతనం కోసం వచ్చి నాలుగో అంతస్తు నుంచి జారిపడి తలకు బలమైన గాయమవడంతో మృతి చెందినట్టుగా పోలీసులు భావిస్తున్నారు. ఫుల్ హ్యాండ్స్ బ్లాక్ అండ్ వైట్ నెట్ టీషర్ట్ ధరించిన యువకుడి ఎడమ చేతిపై అనిత అనే పేరుతో టాటూ ఉన్నట్లు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బస్టాప్ స్థలంలో అక్రమ పార్కింగ్

- ప్రభుత్వ స్థలం కబ్జాకు పలువురు యత్నం
- ఆర్టీసీ నైట్‌హాల్ట్ బస్‌లు నిలిపేందుకు స్థలం కూడా లేదు



ఆల్విన్ కాలనీ లాస్ట్ బస్టాప్ స్థలంలో పార్క్ చేసిన వాహనాలు

హైదర్‌నగర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్‌కాలనీ చివరి బస్టాప్ వద్ద ఉన్న ప్రభుత్వ స్థలం అక్రమ పార్కింగ్ దందాకు అడ్డగా మారుతుంది. కాలనీ మధ్యలో ఈ స్థలం పిల్లలకు ఆడుకునేందుకు ఉదయం, సాయంత్రం వేళ్లలో వాకింగ్ చేసేందుకు ఉపయోగపడుతుంది. అధికారుల నిర్లక్ష్యం వారి పాలిట శాపంగా మారుతోంది. నిత్యం ఈ స్థలంలో కార్లు, ద్విచక్రవాహనాలు, పార్కింగ్ చేస్తూ అటుగా వచ్చే ఆర్టీసీ బస్సులకు అడ్డుగా నిలుపుతున్నారు. బస్టాండ్‌లో సైతం బస్సులు తిరగలేని పరిస్థితి నెలకొంది. ఇక్కడ కార్లు నిలపుతున్నవారు బస్టాప్‌లో కార్లను నిలపకూడదని ఆర్టీసీ సిబ్బంది, డ్రైవర్లు చెబితే వారిపట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్నట్లు బస్సు డ్రైవర్లు వాపోతున్నారు. పార్కింగ్ చేయడానికి బస్టాప్‌లో స్థలం లేకపోతే బస్సుల రాకను నిలిపివేయనున్నట్లు ఆర్టీసీ వారు కూడా చెబుతున్నారు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలగనుంది. ఎకరం పైగా ఉన్న స్థలం అక్రమ పార్కింగ్ కు అడ్డాగా మారింది.

ప్రైవేటు వ్యక్తుల వసూళ్లు

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఆల్విన్‌కాలనీ లాస్ట్ బస్టాప్‌లో సర్వే నంబర్ 276లో గతంలో రెండు ఎకరాల స్థలం ఉండేది. ఇందులో పీఎఫ్ కార్యాలయానికి ఐదేళ్ల క్రితం కొంత స్థలాన్ని కేటాయించగా 20 గుంటల వరకు స్థలం ఆక్రమణకు గురైంది. మీగత ఎకరం 8 గుంటల స్థలంలో కమ్యూనిటీహాల్ ఏర్పాటు చేసి ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరుతు స్థానికులు ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన గాంధీ స్థలాన్ని కాపాడి స్థలం చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులను కోరారు. కొందరు స్థలం తమకు చెందినదంటూ పార్కింగ్‌కు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తుననట్లు ఆరోపణలు ఉన్నాయి. పండుగలు వారాంతపు సంతలు వాణిజ్య ప్రకటనల దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు ఇక్కడ కొందరు డబ్బులు వసూలు చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తునానరు. ఇక్కడి స్థలంలో వీధిదీపాలు సరిగా లేకపోవడంతో వాహనాల మధ్య పోకిరలు తిష్టవేసి మద్యం తాగడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కల్పించుకొని అక్కడ అక్రమ పార్కింగ్ వ్యవస్థను తొలగించి బస్సుల రాకపోకలకు మార్గం సుగమం చేయాలని పలు కాలనీవాలు కోరుతున్నారు.

ప్రజల రాకపోకలు ఇక్కడి నుంచే..

ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని ఆల్విన్‌కాలనీ ఫేజ్ -2 వెంకటపాపయ్యనగర్, కాకతీయనగర్, జీఎస్ఆర్‌కాలనీ, ధరణీనగర్ తదితర కాలనీల ప్రజలు ఇక్కడి నుంచే నగరంలోని ప్రధాన ప్రాంతాలకు బస్సు ప్రయాణం చేస్తుంటారు. ఇక్కడ స్థలంలో కొందరి ప్రయోజనం కోసం ఏర్పాటు చేసిన అక్రమపార్కింగ్ 10 కాలనీల ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగిస్తుంది. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ఇక్కడి ప్రభుత్వ స్థలాన్ని కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించడంతో పాటు ఇక్కడ పార్కింగ్ చేసిన వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా కాలనీ నుంచి డిమాండ్లు వస్తున్నాయి.

బస్సులను నిలిపేస్తామటున్నారు



ఆల్విన్ కాలనీ లాస్ట్ బస్టాప్‌లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని అధికారులు కాపాడాలి. కాలనీకి బస్‌కోసం ఎన్నో సార్లు ఆర్టీసీ అధికారుల చుట్టూ తిరిగి బస్ సౌకర్యం ఏర్పాటు చేశాం. అక్రమ పార్కింగ్‌తో ఇప్పుడు ఇక్కడ కనీసం బస్ నిలిపేందుకు సైతం స్థలం లేకపోవడంతో బస్సులు నిలిపివేస్తామని ఆర్టీసీ వాళ్లు చెబుతున్నారు. రెవిన్యూ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి.


-కొండారెడ్డి, స్థానికుడు

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి



సమీపంలో సుమారు 10 వరకు కాలనీలు ఉన్నాయి. ఏ ఒక్క కాలనీలో కూడా పార్కుగాని అందరూ కలిసేందుకు సంక్షేమ సంఘం భవనాలు కూడా లేవు. కొంత స్థలాన్ని బస్టాప్ నిర్మాణానికి కేటాయించి మిగత స్థలంలో ప్రజా అవసరాలకు ఉపయోగపడే ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులను కోరుతున్నాం. వాహనాల పార్కు చేయకుండా అధికారులు తక్షణం స్పందించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి.

-కట్టా శ్రీనివాసరావు, స్థానికుడు



కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోటా రూ.11, వంకాయ రూ.23, బెండకాయ రూ.35, పచ్చి మిర్చి రూ.45, బజ్జి మిర్చి రూ.23, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.38, క్యాబేజీ రూ.13, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.35, గోబి పువ్వు రూ.25, దొండకాయ రూ.45, చిక్కుడు రూ.40, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.35, క్యాప్సికం రూ.47, ఆలుగడ్డ రూ.26, కీర రూ.15, దోసకాయ రూ.23, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.18, కంద రూ.60, ఉల్లిపొరక రూ.45, ఉల్లిగడ్డ రూ.39, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.40, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.28, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయ రూ.10-12, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండుమిర్చి రూ.220, అల్లం రూ.100, వెల్లుల్లి రూ.360, చింతపండు రూ.140, పండుమిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభం



కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు సంఘాల ప్రతినిధులు

హైదరాబాద్ సిటీ, జనవరి3(ఆంధ్రజ్యోతి): దేశ దేశాలలోని తెలుగు వారందరినీ ఒకే వేదికమీదకు తెచ్చింది ప్రపంచ తెలుగు సమాఖ్య. ఆ సంస్థ 12వ ద్వైవార్షికోత్సవ మహాసభలు శుక్రవారం నోవొటెల్‌లో ప్రారంభమయ్యాయి. అమెరికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, హాంకాంగ్, సింగపూర్, గల్ఫ్ దేశాల తెలుగు సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. మారిషస్, మలేషియా, మయన్మార్ తదితర దేశాల్లో రెండు శతాబ్దాల కిందట వలసవెళ్లిన వారి వారసులు విచ్చేశారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే వామనగుంటలు, అష్టాచెమ్మ, వైకుంఠపాళి తదితర ఆటలు, బొమ్మల కొలువులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. శుక్రవారం మొదలైన ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలకు మారిషస్ నుంచి 23మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఆంగ్లేయుల పాలనలో సుమారు 1830లలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తదితర ప్రాంతాల నుంచి కొందరు మారిషస్‌కు కూలీలుగా వలస వెళ్లారు. వారందరి సంతతికి చెందిన నాలుగో తరం ఆ దేశంలో 50వేల మందికిపైగా ఉన్నట్లు మారిషస్ తెలుగు సంఘం ప్రతినిధి సింహాద్రి అచ్చయ్య తెలిపారు. భాద్రపద పాడ్యమి రోజు నుంచి 40రోజుల పాటు దుర్గాపూజ, గోవిందదీక్ష మా పూజాది కార్యక్రమాల్లో భాగం. శ్రీరామ నవమి, ఉగాది పండుగలు ఘనంగా జరుపుకుంటాం" అని మారిషస్ తెలుగు సంఘం అధ్యక్షుడు హెవిన్ గురయ్య 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేకంగా వివరించారు. 'మాకు కులాలంటే ఏమిటో తెలియదు. తెలిసిందల్లా తెలుగువారిమని మాత్రమే. తెలుగు వారిగా మేమంతా కలిసున్నాం" అని మారిషస్‌లో తెలుగు బోధిస్తోన్న రాజవంతీ పేర్కొన్నారు. ఆ దేశంలో 4లక్షల మందికిపైగా తెలుగువారు ఉన్నట్లు మలేషియా తెలుగు సంఘం సలహాదారు అచ్చయ్య కుమార్ రావు తెలిపారు. మలేషియాలోని తెలుగు జనాభాలో 30శాతంకుపైగా దళిత నేపథ్యం కలిగినవారే. పెళ్లిళ్లలోనూ కులాలను పట్టించుకోము. నూకాలమ్మ, పైడయ్య తదితర దేవుళ్లను ఆరాధిస్తాం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని మా పూర్వీకుల మూలాలనూ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాం" అని అచ్చయ్యకుమార్ రావు చెప్పారు.నా పేరు వేమూరి రాజేష్. దుబాయ్ నుంచి ప్రత్యేకంగా వచ్చాను. తెలుగు సమాఖ్య మహాసభల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. అమెరికాకు ఏమాత్రం తీసిపోని విధంగా తెలుగునాట అత్యున్నత ప్రమాణాలతో నేత్రవైద్యాలయాన్ని నెలకొల్పడం చాలా గర్వంగా ఉందని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రుల వ్యవస్థాపకుడు డాక్టర్ గుళ్లపల్లి నాగేశ్వర రావు అన్నారు. కార్యక్రమంలో భారత్ బయోటెక్ ఛైర్మన్ కృష్ణ ఎల్లా, రెడ్డీస్ ల్యాబ్ ఎండీ జీవీ ప్రసాద్, గ్రాన్యూల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి, స్కైరూట్ ఎయిరోస్పేస్ వ్యవస్థాపకుడు పవన్‌కుమార్, ఐ స్ప్రౌట్ వ్యవస్థాపకురాలు సుందరి పాటిబండ్ల తదితరులు పాల్గొని వారి వ్యాపార ప్రస్థానాన్ని వివరించారు. సమావేశానికి యార్లగడ్డ హరిశ్చంద్రప్రసాద్ సమన్వయ కర్తగా వ్యవహరించారు.

నుమాయిష్ ఎగ్జిబిషన్ ప్రారంభం

అఫ్జల్‌గంజ్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): నుమాయిష్ ద్వారా వచ్చే ఆదాయంతో నిర్వహిస్తున్న విద్యాసంస్థల సంఖ్యను మరింత పెంచాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎగ్జిబిషన్ సొసైటీకి సూచించారు. శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన నుమాయిష్‌ను మంత్రి డి.శ్రీధర్‌బాబు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీ హనుమంతరావు (వీహెచ్)తో కలిసి బెలున్లు ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రస్తుతం ఇరవై విద్యాసంస్థలు కొనసాగుతుండగా వాటిని 30వరకు పెంచాలని కోరారు. అందుకు అవసరమయ్యే అనుమతులు, ఇతరాత్ర సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఎగ్జిబిషన్ స్థలం లీజు విషయమై ముఖ్యమంత్రితో మాట్లాడతానన్నారు. ఐటీ మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంజనీరింగ్ కాలేజీగా మార్చి అడ్మిషన్లు చేపడుతామన్నారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు, తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్, ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు కె.నిరంజన్, కార్యదర్శి బి.సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అంబేద్కర్ వర్సిటీ వీసీ ప్రొ.ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ డా.ఎల్.విజయకృష్ణారెడ్డి

మహిళలకు సమాన హక్కులు కల్పించాలి

హైదరాబాద్ సిటీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మహిళలు విద్యా, రాజకీయ రంగాల్లో ముందు వరుసలో ఉండాలని సామాజిక కార్యకర్త, రచయిత్రి జూపాక సుభద్ర అన్నారు. డా.బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ మహిళాభివృద్ధి, విస్తరణ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూపాక సుభద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా 'స్త్రీ అస్తిత్వవాద స్ఫూర్తి సావిత్రిబాయి పూలే' అనే అంశంపై ప్రసంగించారు. మహిళల హక్కులను పరిరక్షించడం, రాజకీయ ప్రాతినిధ్యం మొదలుకొని అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనన్నారు. మహిళలకు అన్యాయం జరిగితే ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన బాధ్యత కూడా మహిళలు, మహిళా సంఘాలపై ఉందన్నారు. విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.పుష్పా ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. మహిళల సాధికారత, అభ్యున్నతి, వివక్ష నిర్మూలన పై విశ్వవిద్యాలయం ద్వారా పాఠ్యాంశాలను అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. విశ్వవిద్యాలయ మహిళా అభివృద్ధి, విస్తరణ కేంద్రం ఇన్‌చార్జి డా.జి.మేరీ సునంద కార్యక్రమం నిర్వహణ, ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో కళల విభాగ డీన్ ప్రొ.కె.రాణి రజిత మాధురి, పలు విభాగాల డైరెక్టర్లు, డీన్స్, అన్ని విభాగాల అధిపతులు, విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి

సావిత్రిబాయి పూలే జయంతి, మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా డా.బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాల ప్రాంగంణంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ డా.ఎల్.విజయ కృష్ణారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పా చక్రపాణి, మహిళా అభివృద్ధి విస్తరణ కేంద్ర ఇంచార్జి ప్రొ.జి.మేరి సునంద, డైరెక్టర్లు ప్రొ.ఐ.ఆనంద్ పవర్, ప్రొ.వడ్డానం శ్రీనివాస్, డా.పల్లవి కబ్దే, ప్రొ.చంద్రకళ, డా.ఎన్.రజనీ, డా.వై.వెంకటేశ్వర్లు, డా.ఏ.రమాదేవి, పలు విభాగాల అధిపతులు, డీన్స్ బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో జరిగిన దాడి

ఆకస్మికంగా జరిగింది కాదు: వక్తలు



సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్

పంజాగుట్ట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): 'హైదరాబాద్ నగరంలో ఇటీవల జరిగిన పుస్తక ప్రదర్శనలో అనువాదకులు, సంపాదకులు, ప్రచురణకర్తల మీద జరిగిన దాడి ఆకస్మికంగా జరిగింది కాదు. తెలంగాణలో మత విద్వేషాలు సృష్టించి అధికారంలోకి రావాలనే పథకం ఉంది. మూక దాడి సంస్కృతి సమాజానికి ప్రమాదం. కుట్రపూరితంగా టార్గెట్‌గా చేసుకుని చేసే దాడులను కలిసి కట్టుగా ఎదుర్కొందామని' పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం, తెలంగాణ ఫర్ పీఎస్, యూనిటీ ఆధ్వర్యంలో 'పుస్తక రచన, ప్రచురణ, విక్రయాలపై మతోన్మాద శక్తుల దాడిని ఖండిద్దాం' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో జరిగిన సంఘటనలు ఆకస్మికంగా జరిగిన సంఘటన కాదని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన రక్షణలను మార్చడానికి ప్రయతించే శక్తులే భావప్రకటన స్వేచ్ఛ మీద దాడికి పూనుకుంటున్నాయని అన్నారు. సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక నిర్మాణాత్మకమైన కృషి జరగాలని, కవులు, రచయితలు, సంపాదకులు, సామాజిక కార్యకర్తలపై దాడి ఇది మొదటిది కాదు చివరిది కాదు అని, ఇప్పటి వరకు మూడు సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ఫాసిజం పునాదులు మనిషి భయంతో ఉంటాయని అన్నారు. అల్లం నారాయణ మాట్లాడుతూ వారికి ఒక్క దేవుడు లేడని, చాలా మంది దేవుళ్ళు ఉన్నారని, అయ్యప్ప కూడా వారి దేవుడు అయ్యాడని అన్నారు. నందిని సిధారెడ్డి మాట్లాడుతూ అస్థిత్వాల మధ్య చీలిక ఉండడంతో మనం బలహీనంగా కనబడుతున్నామని అన్నారు. రమా మేల్కొటే, వివిధ సంఘాల నాయకులు సజయ, వి.సంధ్య, సారా మాథ్యూ, కల్పనా కన్నాభిరామన్, తిరుణగరి దేవకి దేవి, అరుణ తదితరులు మాట్లాడారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, కవులు, రచయితలు వి.ఎస్ బోస్, చూపు కాత్యాయని, సత్యవతి, కృష్ణ కుమారి, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, స్టాలిన్, కేవీఎల్, విబి జ్యోతి, జితిన్ కుమార్, శివ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

శృంగేరీ శంకర మఠంలో భగవద్గీత తరగతులు

అల్లాపూర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మోతీనగర్‌లోని శృంగేరీ శ్రీ శారదా శంకర మఠంలో చిన్నారులు, విద్యార్థులకు ఉచితంగా 'భగవద్గీత బోధన' ఉంటుందని మఠం ప్రతినిధి సీఎస్ఆర్ మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల తల్లిదండ్రులు తమ పిల్లల పేర్లను ఈ నెల 5 లోపు నమోదు చేయించుకోవాలని కోరారు. వచ్చే ఏప్రిల్‌లో శృంగేరీ జగద్గురు విధుశేఖర భారతి స్వామివారు తమ మఠానికి విచ్చేస్తున్న సందర్భంగా ఈ తరగతులు నిర్వహిస్తున్నామని, చిన్నారులు బాగా అభ్యసించి ప్రతిభ చూపితే స్వామివారి ముందు ఆయా చిన్నారులచే కచేరీ ఏర్పాటు చేయించనున్నట్లు తెలిపారు. ఆదివారాలు, సెలవుదినాల్లో ఉదయం 10 నుంచి 12 వరకు తరగతులు ఉంటాయని, మౌఖిక పరీక్ష పెట్టి అభ్యర్థులను కచేరీకి ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి



మాట్లాడుతున్న సంద్ర సుధీర్

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): లక్ష్యంతో ముందుకెళ్తే ఎన్ని అడ్డంకులు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొనవచ్చని మోటివేషనల్ స్పీకర్ సంద్ర సుధీర్ అన్నారు. ఈ మేరకు కూకట్‌పల్లి ఎన్ఆర్‌సీ గార్డెన్‌లో గురువారం భారత్ వికాస్ పరిషత్, కూకట్‌పల్లి మండలం ట్రస్మా, సీఎంఎస్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువుకోవాలన్నారు. ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు ఎలా రాయాలనే అంశం గురించి వివరించారు. కార్యక్రమంలో ట్రస్మా ఛైర్మన్ వి.రామకృష్ణారావు, అధ్యక్షులు కమలాకర్, ప్రధాన కార్యదర్శి రవిబాబు, కోశాధికారి సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షులు సీహెచ్ అనిల్, ప్రతినిధులు పంచశీల శ్రీనివాస్, సుకృత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు పలు పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు ఆమె చిత్రపటాలకు నివాళులర్పించారు.



కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు

హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో దాడి ఆకస్మికంగా జరిగింది కాదు: వక్తలు


సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్

పంజాగుట్ట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): 'హైదరాబాద్ నగరంలో ఇటీవల జరిగిన పుస్తక ప్రదర్శనలో అనువాదకులు, సంపాదకులు, ప్రచురణకర్తల మీద జరిగిన దాడి ఆకస్మికంగా జరిగింది కాదు. తెలంగాణలో మత విద్వేషాలు సృష్టించి అధికారంలోకి రావాలనే పథకం ఉంది. మూక దాడి సంస్కృతి సమాజానికి ప్రమాదం. కుట్రపూరితంగా టార్గెట్‌గా చేసుకుని చేసే దాడులను కలిసికట్టుగా ఎదుర్కొందామని' పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం, తెలంగాణ ఫర్ పీఎస్, యూనిటీ ఆధ్వర్యంలో 'పుస్తక రచన, ప్రచురణ, విక్రయాలపై మతోన్మాద శక్తుల దాడిని ఖండిద్దాం' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో జరిగిన సంఘటనలు ఆకస్మికంగా జరిగిన సంఘటన కాదని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన రక్షణలను మార్చడానికి ప్రయతించే శక్తులే భావప్రకటన స్వేచ్ఛ మీద దాడికి పూనుకుంటున్నాయని అన్నారు. సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక నిర్మాణాత్మకమైన కృషి జరగాలని, కవులు, రచయితలు, సంపాదకులు, సామాజిక కార్యకర్తలపై దాడి ఇది మొదటిది కాదు చివరిది కాదు అని, ఇప్పటి వరకు మూడు సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ఫాసిజం పునాదులు మనిషి భయంతో ఉంటాయని అన్నారు. అల్లం నారాయణ మాట్లాడుతూ వారికి ఒక్క దేవుడు లేడని, చాలా మంది దేవుళ్ళు ఉన్నారని, అయ్యప్ప కూడా వారి దేవుడు అయ్యాడని అన్నారు. నందిని సిధారెడ్డి మాట్లాడుతూ అస్తిత్వాల మధ్య చీలిక ఉండడంతో మనం బలహీనంగా కనబడుతున్నామని అన్నారు. రమా మేల్కొటే, వివిధ సంఘాల నాయకులు సజయ, వి.సంధ్య, సారా మాథ్యూ, కల్పనా కన్నాభిరామన్, తిరుణగిరి దేవకి దేవి, అరుణ తదితరులు మాట్లాడారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, కవులు, రచయితలు వి.ఎస్ బోస్, చూపు కాత్యాయని, సత్యవతి, కృష్ణ కుమారి, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, స్టాలిన్, కేవీఎల్, విబి జ్యోతి, జిలిన్ కుమార్, శివలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నేతలకు శుభాకాంక్షలు


సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతున్న వివేకానందనగర్ డివిజన్ సీనియర్ నాయకులు నాగమణి, యాదగిరి
- హైదర్‌నగర్, జనవరి 3(ఆంధ్రజ్యోతి)


పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న హఫీజ్‌పేట డివిజన్ నాయకులు బాలింగ్ గౌతంగౌడ్, సుదేష్, తదిరులు పాల్గొన్నారు. - మియాపూర్, జనవరి 3(ఆంధ్రజ్యోతి)


పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు
- హైదర్‌నగర్, జనవరి 3(ఆంధ్రజ్యోతి


ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దొడ్ల రామకృష్ణగౌడ్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు
- హైదర్‌నగర్, జనవరి 3(ఆంధ్రజ్యోతి)

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం


టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్‌లోని తన కార్యాలయంలో శుక్రవారం కూకట్‌పల్లి మండల టీఎస్‌యూటీఎఫ్ - 2025 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడంతో పాటు తమవంతు బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జయసింహరెడ్డి, జిల్లా కోశాధికారి గొడుగు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు విటల్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడు మస్తాన్‌వలి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షురాలు మణి, బాలానగర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అనంతయ్య, రాజశేఖర్, రామారావు పాల్గొన్నారు.

ఓబీసీ అసోసియేషన్ క్యాలెండర్..


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న భెల్ జీఎం శ్రీనివాస్‌రావు, సంఘం సభ్యులు

భెల్‌కాలనీ, జనవరి3 (ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025 క్యాలెండర్‌ను శుక్రవారం అసోసియేషన్ కార్యాలయంలో హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ శ్రీనివాస రావు పలువురు ఉన్నతాధికారులు, అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రామ్‌రాజు యాదవ్ ప్రధాన కార్యదర్శి నాగమోహన్ కార్యవర్గ సభ్యులు గోపాల్, ఆంజనేయులు, గోవర్ధన్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.


సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న భెల్ అధికారులు, ఉద్యోగులు

సావిత్రిబాయి పూలేకు నివాళి


పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు


కార్యక్రమంలో మాట్లాడుతున్న జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రవీందర్

భెల్‌కాలనీ/గచ్చిబౌలి, జనవరి 3(ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే మహిళా సాధికారిత సాధ్యమవుతుందని భెల్ హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా భెల్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భెల్ టౌన్‌షిప్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో జయంతి సభను నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీఎం శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ... దేశంలో మొదటి ఉపాధ్యాయురాలిగా రాణించిన ఘనత సావిత్రిబాయి పూలేకే దక్కిందన్నారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని, నేటి మహిళలు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను సన్మానించారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికార, గుర్తింపు సంఘాల నాయకులు, అసోసియేషన్‌ల ప్రతినిధులు, ఓబీసీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో..

మహిళలు దేశంలో అనేక రంగాల్లో ముందుకొస్తున్నారని మహిళలు అన్నిరంగాల్లో విజయాలు సాధించడానికి ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని శేరిలింగంపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రవీందర్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నల్లగండ్లలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, నాయకులు

● నల్లగండ్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ నాయకులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు శ్యామ్, లోకేష్, భుజంగం, శివానంద్‌రెడ్డి పాల్గొన్నారు.

● ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించి ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు వెంకటస్వామి, చందుయాదవ్, సుధాకర్, కాసీం, శివకుమార్, ధర్మతేజ, నితీష్, కొండలయ్య, బాలస్వామి, గోపి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సమాన హక్కులు కల్పించాలి


మాట్లాడుతున్న సామాజిక కార్యకర్త, రచయిత్రి జూపాక సుభద్ర

హైదరాబాద్ సిటీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మహిళలు విద్యా, రాజకీయ రంగాల్లో ముందు వరుసలో ఉండాలని సామాజిక కార్యకర్త, రచయిత్రి జూపాక సుభద్ర అన్నారు. డా.బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ మహిళాభివృద్ధి, విస్తరణ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూపాక సుభద్ర హాజరయ్యారు. ఈసందర్భంగా 'స్త్రీ అస్తిత్వవాద స్ఫూర్తి సావిత్రిబాయి పూలే' అనే అంశంపై ప్రసంగించారు. మహిళల హక్కులను పరిరక్షించడం, రాజకీయ ప్రాతినిధ్యం మొదలుకొని అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనన్నారు. మహిళలకు అన్యాయం జరిగితే ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన బాధ్యత కూడా మహిళలు, మహిళా సంఘాలపై ఉందన్నారు. విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.పుష్పా ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. మహిళల సాధికారత, అభ్యున్నతి, వివక్ష నిర్మూలనపై విశ్వవిద్యాలయం ద్వారా పాఠ్యాంశాలను అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. విశ్వవిద్యాలయ మహిళా అభివృద్ధి, విస్తరణ కేంద్రం ఇన్‌చార్జి డా.జి.మేరీ సునంద కార్యక్రమం నిర్వహణ, ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో కళల విభాగ డీన్ ప్రొ.కె.రాణి రజిత మాధురి, పలు విభాగాల డైరెక్టర్లు, డీన్స్, అన్ని విభాగాల అధిపతులు, విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

● సావిత్రిబాయి పూలే జయంతి, మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా డా.బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాల ప్రాంగణంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ డా.ఎల్.విజయ కృష్ణారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పా చక్రపాణి, మహిళా అభివృద్ధి విస్తరణ కేంద్ర ఇంచార్జి ప్రొ.జి.మేరి సునంద, డైరెక్టర్లు ప్రొ.ఐ.ఆనంద్ పవర్, ప్రొ.వడ్డానం శ్రీనివాస్, డా.పల్లవి కబ్డే, ప్రొ.చంద్రకళ, డా.ఎన్.రజనీ, డా.వై.వెంకటేశ్వర్లు, డా.ఏ.రమాదేవి, పలు విభాగాల అధిపతులు, డీన్స్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.


సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అంబేడ్కర్ వర్సిటీ వీసీ ప్రొ.ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ విజయకృష్ణారెడ్డి

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, జనవరి 3(ఆంధ్రజ్యోతి): కొమరం భీం ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10.00 నుంచి 10.30గంటల వరకు టీఎన్‌జీఓస్‌కాలనీ, కొమరంభీం కాలనీలో విద్యుత్ ఉండదని అధికారులు తెలిపారు. జయభేరి ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 11గంటల వరకు జయభేరి ఎన్‌క్లేవ్, ఏపీహెచ్‌బీ కాలనీ, ఫేజ్-4, ఓల్డ్‌గచ్చిబౌలి వీధినెంబర్-3లో విద్యుత్ ఉండదన్నారు. 11నుంచి 11.30గటల వరకు గచ్చిబౌలి గ్రామం, అపర్ణ సంగ్రిల, కేశవ నగర్, జయభేరి ఫేజ్-4, జర్నలిస్టుల కాలనీ, ఫైర్‌స్టేషన్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

● 11.30నుంచి 12గంటల వరకు జీపీఆర్‌ఏ క్వార్టర్స్, యూకో బ్యాంక్, గ్రీన్‌ల్యాండ్ కాలనీ, 12.30నుంచి 1గంటల వరకు ఖాజాగూడ అపార్ట్‌మెంట్ , సాయి ఐశ్వర్య, మధ్యాహ్నం 1.00నుంచి 1.30గంటల వరకు జేపీ కాలనీలో విద్యుత్ ఉండదన్నారు.

● జనచైతన్య ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2నుంచి 2.30గటల వరకు వాసవీ జీపీ, గోల్ఫ్‌వ్యూ అపార్ట్‌మెంట్స్ సంధ్య ఎలైట్, హెచ్‌ఎండీఏ బిల్డింగ్స్, ఎస్‌ఎఎస్ ఇన్‌ఫ్రా, 2.30నుంచి 3గంటల వరకు ఇందిరా నగర్, ఓల్డ్ గచ్చిబౌలి వీధి నెంబర్ 1,2, సెంట్రల్‌మాల్, 3.30నుంచి 4గంటల వరకు నానక్‌రాంగూడ గ్రామం, హనుమాన్ టెంపుల్, ఎన్సీబిన్సీ, టీజీఐఐసీ, వైఎస్ఆర్‌భవన్, 4నుంచి 4.30గంటల వరకు జయభేరిఎన్‌క్లేవ్, ఈఎస్‌సీఐ స్టాఫ్ కళాశాలలో విద్యుత్ ఉండదన్నారు.

'కలెక్టర్ కార్యాలయానికి బస్సు సౌకర్యం కల్పించాలి'

గచ్చిబౌలి, జనవరి 3(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నుంచి కొంగర్‌కలాన్‌లో ఏర్పాటు చేసిన కలెక్టర్ కార్యాలయానికి బస్సు సౌకర్యం కల్పించాలని శేరిలింగంపల్లి మాజీ కౌన్సిలర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ గచ్చిబౌలి ఆర్టీసీ డిపో మేనేజర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం వినతిపత్రం అందించి ప్రజల ఇబ్బందులను వివరించారు. నగరంలో ఉన్న జిల్లా కార్యాలయాన్ని నగరం బయట ఏర్పాటు చేయడంవల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వివిధ పనులపై కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లేవారిని దృష్టిలో ఉంచుకొని బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి


జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

భెల్‌కాలనీ, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): భారతీనగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో అభివృద్ధి, నిర్మాణాల కోసం ప్రతిపాదిక పనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కార్పొరేటర్ సిందూ ఆదర్శ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు పటాన్‌చెరు డిప్యూటీ కమిషనర్ సూరేష్, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ శంకర్‌తో కలిసి జోనల్ కార్యాలయంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పలు సమస్యలపై చర్చించారు. బొంబేకాలనీలో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌కు ప్రహరీ నిర్మాణం, మ్యాక్ సొసైటీ, బీడీఎల్ కాలనీలో వివిధ నిర్మాణాలకు నిధులను విడుదల చేసి, టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని కోరారు. ఎంఐజీకాలనీలో పారిశుధ్య సిబ్బంది కేవలం ప్రధాన రోడ్లపైనే పనులు చేపడుతున్నారని, అంతర్గత రోడ్లలో కూడా పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి పనులను పరిశీలించి నిధులు మంజూరు చేస్తామని చెప్పారు.

గుర్తుతెలియని మహిళ ఆత్మహత్య

మోతీనగర్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని మహిళ ఆత్మహత్య చేసుకుంది. మాదాపూర్‌లోని దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి పైనుంచి దూకి గుర్తు తెలియని ఓ మహిళ(45) మృతి చెందిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. మహిళ గురువారం ఆత్మహత్యకు పాల్పడినట్టు మాదాపూర్ పోలీసులు పేర్కొన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా సేవతోనే పోలీసులకు గుర్తింపు


గౌరవ వందనం స్వీకరిస్తున్న అభిలాషబిస్తు

గచ్చిబౌలి, జనవరి 3(ఆంధ్రజ్యోతి): పోలీసులు విధి నిర్వహణలో నిజాయితీగా ప్రజలకు సేవలు అందించినప్పుడే సమాజం గుర్తించి గౌరవిస్తుందని రాష్ట్ర పోలీస్‌శాఖ ఆర్‌బీవీఆర్ఆర్ ఇన్‌చార్జి ట్రైనింగ్ డీజీపీ అభిలాషబిస్తు అన్నారు. శుక్రవారం కొండాపూర్‌లోని 8వ పోలీస్ బెటాలియన్‌లో 507 మంది ట్రైనింగ్ కానిస్టేబుళ్లతో పరేడ్ నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ సన్ని ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 9 నెలల పాటు శిక్షణ పూర్తిచేసుకొని విధుల్లోకి వెళ్తున్న సందర్భంగా కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు.తమకు కేటాయించిన పోలీస్‌స్టేషన్లలో మంచి సేవలు అందించినప్పుడే గుర్తింపు, గౌరవం వస్తుందన్నారు. కష్టపడిపనిచేసి ప్రజలకు సేవలు అందించి ప్రభుత్వానికి, పోలీస్‌శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విధి నిర్వహణలో కష్టపడి పనిచేస్తేనే భవిష్యత్‌లో వారికి పదోన్నతులు, అవార్డులు, రివార్డులు కూడా ఉంటాయన్నారు. 9నెలల శిక్షణ కాలంలో ప్రతిభ చూపిన పోలీసులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ప్రిన్సిపాల్ సన్ని, బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'మహిళల సంక్షేమమే ధ్యేయం'

దుండిగల్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): మహిళల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నామని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సుంకరి కృష్ణవేణి అన్నారు. శుక్రవారం దుండిగల్ మున్సిపాలిటీ 26వ వార్డు శంబీపూర్‌లో నూతనంగా నిర్మించిన మహిళా భవనాన్ని కృష్ణవేణి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా ఉపాధ్యాయ దినోత్సవం రోజున మహిళల కోసం ఈ భవనాన్ని ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంబీపూర్ కృష్ణ, సీఈఓలు మంజుల, ఆర్పీలు లక్ష్మి, రాణి, స్వరూపా, ఉమారాణి, మల్లేశ్వరి, గ్రామస్థులు, పుష్పమ్మ, వరలక్ష్మి, శ్రవంతి, లత, లావణ్య, దమయంతి, అనిత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

వె'గోల్డెన్ వైష్ణవి!

● సీఎం కప్ అండర్-14 క్రీడా పోటీల్లో.. హెచ్‌సీయూ విద్యార్థినికి బంగారు పతకం


వైష్ణవి

హైదరాబాద్ సిటీ, జనవరి 3(ఆంధ్రజ్యోతి): చీఫ్ మినిస్టర్స్ కప్ క్రీడా పోటీల్లో హెచ్‌సీయూ విద్యార్థినికి బంగారు పతకం లభించింది. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన అండర్ 14 రిథమిక్ యోగా పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వైష్ణవి విజేతగా నిలిచింది. వైష్ణవి క్యాంపస్ స్కూల్‌లో 7వతరగతి చదువుతోంది. విశేషమైన సంకల్పం, నైపుణ్యంతో క్యాంపస్ స్కూల్‌కు ప్రాతినిధ్యం వహించిన వైష్ణవి గురువారం ముఖ్యమంత్రి చేతులమీదుగా బంగారు పతకాన్ని, ప్రశంసాపత్రాన్ని అందుకుంది. క్యాంపస్ స్కూల్‌లో వైష్ణవి.. స్థిరమైన అభ్యాస దినచర్య, ఆసనాలను మాస్టరింగ్ చేయడంపై తిరుగులేని పట్టు సాధించింది. తాజా పోటీల్లో ఆమె అసాధారణమైన వశ్యత, సమతుల్యతను ప్రదర్శించింది. కఠినమైన శిక్షణలో అధునాతన భంగిమలు, శ్వాస పద్ధతులు ఉన్నాయి, ఈ అంశాలన్నీ సీఎం కప్ ఛాంపియన్‌షిప్‌లో వైష్ణవి విజేతగా నిలవడానికి దోహదపడ్డాయి. బంగార పతక విజేత వైష్ణవిని యూనివర్సిటీ ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు. అలాగే, భవిష్యత్తులో ఆమె మరిన్ని పోటీలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

నుమాయిష్ ఆదాయంతో విద్యాసంస్థల సంఖ్యను పెంచాలి

● మంత్రి పొన్నం ప్రభాకర్

అఫ్జల్‌గంజ్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): నుమాయిష్ ద్వారా వచ్చే ఆదాయంతో నిర్వహిస్తున్న విద్యాసంస్థల సంఖ్యను పెంచాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎగ్జిబిషన్ సొసైటీకి సూచించారు. శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన నుమాయిష్‌ను మంత్రి శ్రీధర్‌బాబు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీ హనుమంతరావు (వీహెచ్)తో కలిసి బెలున్లు ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రస్తుతం 20విద్యా సంస్థలు కొనసాగుతుండగా వాటిని 30వరకు పెంచాలని కోరారు. అందుకు అవసరమయ్యే అనుమతులు, ఇతర సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఎగ్జిబిషన్ స్థలం లీజు విషయమై ముఖ్యమంత్రితో మాట్లాడతానన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంజనీరింగ్ కాలేజీగా మార్చి అడ్మిషన్లు చేపడుతామన్నారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు, తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు కె.నిరంజన్, కార్యదర్శి బి.సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభం

హైదరాబాద్ సిటీ, జనవరి 3(ఆంధ్రజ్యోతి): దేశ దేశాలలోని తెలుగు వారందరినీ ఒకే వేదికమీదకు తెచ్చింది ప్రపంచ తెలుగు సమాఖ్య. ఆ సంస్థ 12వ ద్వైవార్షికోత్సవ మహాసభలు శుక్రవారం నోవాటెల్‌లో ప్రారంభమయ్యాయి. అమెరికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, హాంకాంగ్, సింగపూర్, గల్ఫ్ దేశాల తెలుగు సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. మారిషస్, మలేషియా, మయన్మార్ తదితర దేశాల్లో రెండు శతాబ్దాల కిందట వలసవెళ్లిన వారి వారసులు విచ్చేశారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే వామనగుంటలు, అష్టాచెమ్మ, వైకుంఠపాళి తదితర ఆటలు, బొమ్మల కొలువులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. శుక్రవారం మొదలైన ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలకు మారిషస్ నుంచి 23మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఆంగ్లేయుల పాలనలో సుమారు 1830లలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తదితర ప్రాంతాల నుంచి కొందరు మారిషస్‌ఎకు కూలీలుగా వలస వెళ్లారు. వారందరి సంతతికి చెందిన నాలుగో తరం ఆ దేశంలో 50వేల మందికిపైగా ఉన్నట్లు మారిషస్ తెలుగు సంఘం ప్రతినిధి సింహాద్రి అచ్చయ్య తెలిపారు. భాద్రపద పాడ్యమి రోజు నుంచి 40రోజుల పాటు దుర్గాపూజ, గోవిందదీక్ష మా పూజాది కార్యక్రమాల్లో భాగం. శ్రీరామ నవమి, ఉగాది పండుగలు ఘనంగా జరుపుకుంటాం" అని మారిషస్ తెలుగు సంఘం అధ్యక్షుడు హెవిన్ గురయ్య 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేకంగా వివరించారు. 'మాకు కులాలంటే ఏమిటో తెలియదు. తెలిసిందల్లా తెలుగువారిమని మాత్రమే. తెలుగు వారిగా మేమంతా కలిసున్నాం" అని మారిషస్‌లో తెలుగు బోధిస్తోన్న రాజవంతీ పేర్కొన్నారు. ఆ దేశంలో 4లక్షల మందికిపైగా తెలుగువారు ఉన్నట్లు మలేషియా తెలుగు సంఘం సలహాదారు అచ్చయ్య కుమార్ రావు తెలిపారు. మలేషియాలోని తెలుగు జనాభాలో 30శాతంకుపైగా దళిత నేపథ్యం కలిగినవారే. పెళ్లిళ్లలోనూ కులాలను పట్టించుకోము. నూకాలమ్మ, పైడయ్య, తదితర దేవుళ్లను ఆరాధిస్తాం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని మా పూర్వీకుల మూలాలనూ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాం" అని అచ్చయ్యకుమార్ రావు చెప్పారు.నా పేరు వేమూరి రాజేష్. దుబాయ్ నుంచి ప్రత్యేకంగా వచ్చాను. తెలుగు సమాఖ్య మహాసభల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. అమెరికాకు ఏమాత్రం తీసిపోని విధంగా తెలుగునాట అత్యున్నత ప్రమాణాలతో నేత్రవైద్యాలయాన్ని నెలకొల్పడం చాలా గర్వంగా ఉందని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రుల వ్యవస్థాపకుడు డాక్టర్ గుళ్లపల్లి నాగేశ్వర రావు అన్నారు. కార్యక్రమంలో భారత్ బయోటెక్ చైర్మన్ కృష్ణ ఎల్లా, రెడ్డీస్ ల్యాబ్ ఎండీ జీవీ ప్రసాద్, గ్రాన్యూల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి, స్కైరూట్ ఎయిరోస్పేస్ వ్యవస్థాపకుడు పవన్‌కుమార్, ఐ స్ప్రౌట్ వ్యవస్థాపకురాలు సుందరి పాటిబండ్ల తదితరలు పాల్గొని వారి వ్యాపార ప్రస్థానాన్ని వివరించారు. సమావేశానికి యార్లగడ్డ హరిశ్చంద్రప్రసాద్ సమన్వయ కర్తగా వ్యవహరించారు.

భగత్‌సింగ్‌నగర్ బస్తీ.. సమస్యలతో కుస్తీ!

- కంకర తేలిన రోడ్డులో ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- మ్యాన్‌హోళ్ల నుంచి పారుతున్న మురుగు
- చేతి పంపులు పనిచేయడంలేదని స్థానికుల ఆవేదన

కుత్బుల్లాపూర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలో ఒకటి.. రెండు కాదు.. అన్నీ సమస్యలే. దశాబ్దం క్రితం వేసిన భగత్‌సింగ్ నగర్ లోని పెద్ద రోడ్డు ప్రస్తుతం అక్కడ కంకర తేలి, గుంతలమయమై పోయింది. బొడ్రాయి సమీపంలో పూర్తిగా కంకర తేలి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ద్విచక్రవాహనాలపై వెళ్లే వారు ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళలు.. కంకర తేలిన రాళ్లతో వాహనం స్కిడ్ అయి కింద పడి పోతున్నారని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా అక్కడక్కడ మ్యాన్‌హోళ్ల నుంచి మురుగునీరు లీకవుతూ రోడ్లపై పారుతోంది. దీంతో తీవ్ర దుర్గంధం ఏర్పడుతుంది. గత ప్రభుత్వం పట్టించుకోలేదు.. ఈ ప్రభుత్వమైనా తమ సమస్యలను గుర్తించి పరిష్కరిస్తుందనుకున్నామని, అధికారులు మా బస్తీవైపు కన్నెత్తి కూడా చూడడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. మా బస్తీపై పాలకులు, అధికారులు సవతితల్లి ప్రేమను చూపిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్యం, అంతర్గత రహదారులతో పాటు చేతి పంపులు పనిచేయడంలేదని తెలుపుతున్నారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో చేతి పంపులను బాగుచేసి అందుబాటులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యను పరిష్కరించకుంటే మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు.



పెంచల్ రెడ్డి విగ్రహం సమీపంలో లీకవుతున్న మురుగునీరు



ప్రభుత్వ పాఠశాల వద్ద ఛిద్రమైన రోడ్డు

డీసీఎం ఢీకొని ఉద్యోగి మృతి

పేట్‌బషీరాబాద్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనాన్ని డీసీఎం ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసుల వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లాకు చెందిన విశ్వనాథ్ శ్రావణ్‌కుమార్ (35)కొంపల్లి మున్సిపల్‌లోని జయభేరి పార్కులోని రుద్రబృందావనంలో కుటుంబ సభ్యులతో నివాసం ఉంటూ, బాలానగర్‌లోని హెచ్‌ఏఎల్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. శుక్రవారం కొంపల్లి నుంచి బైక్‌పై విధులకు వెళుతుండగా మార్గమధ్యంలోని జాతీయ రహదారి-44, జీడిమెట్ల బజాజ్ ఎలక్ట్రానిక్స్ సమీపంలో గుర్తు తెలియని వాహనం బైక్ ను ఢీకొట్టింది. తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని,మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

మహిళల సంక్షేమమే ధ్యేయం

దుండిగల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): మహిళల సంక్షేమాల అవసరం కోసం దుండిగల్ మున్సిపాలిటీ 26వ వార్డు, శంభీపూర్‌లోని నూతనంగా నిర్మించిన మహిళా భవనాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సుంకరి కృష్ణవేణి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళా ఉపాధ్యాయదినోత్సవం రోజున మహిళల కోసం ఈభవనాన్ని ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, సీఈఓలు మంజుల, ఆర్పీలు లక్ష్మి, రాణి, స్వరూపా, ఉమారాణి, మల్లేశ్వరి, గ్రామస్థులు, పుష్పమ్మ, వరలక్ష్మి, శ్రవంతి, జ్యోతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

'భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి'

జీడిమెట్ల, జనవరి 3(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లా రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు సంఘం సభ్యులు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం ఎంపీ నివాసంలో కలిసి మేడ్చల్ జిల్లా రిటైర్డ్ పోలీస్ అధికారులకు సరైన భవనం లేక ఇబ్బందులు పడుతున్నామని విన్నవించారు. వెంటనే ఎంపీ కలెక్టర్‌తో మాట్లాడి స్థలం కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బ్యింగి గోవర్ధన్, యు.లక్ష్మణ్, బి.శ్రీధర్‌రావు, పి.సాంబశివరావు, ఎం.రమేష్, మాలకొండయ్య పాల్గొన్నారు.



సావిత్రిబాయి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న మేడ్చల్ బీజేపీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ నాయకులు

సావిత్రిబాయి పూలేను సమాజం మరువదు

దుండిగల్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): దేశంలోని ఆడబిడ్డల చదువుకు శ్రీకారం చుట్టి, అనేక మంది మహిళలకు చదువు నేర్పిన ఆదర్శ మహిళనే కాకుండా, తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచిన సావిత్రిబాయి పూలేను సమాజం మరువదని, తెలుగు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. శుక్రవారం తెలుగు యూనివర్సిటీలోని ఆధ్యాత్మిక భవన ప్రాంగణంలో నెలకొల్పిన సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని యూనివర్సిటీ అధ్యాపకులతో కలిసి పుష్పమాలను సమర్పించి 194 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుల, మత, భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన అభ్యుదయ వాది సావిత్రిబాయి పూలే అని, భర్త జ్యోతిబా పూలె ప్రోత్సాహంతో విద్య నేర్చుకొని, అనేక అవమానాలకు గురై, అంకుటిత దీక్షతో స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసిన, ఉద్యమకారిణి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖాధిపతి డాక్టర్ రత్తర శ్రీ, కాంజనల్లి గోవర్ధనరాజు, నవ్య శాఖాధిపతి డాక్టర్ వనజ , వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థినులు పాల్గొని సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళులు అర్పించారు.

చిత్తారమ్మదేవి స్వర్ణోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

షాపూర్‌నగర్, జనవరి 3(ఆంధ్రజ్యోతి): గాజులరామారం శ్రీ చిత్తారమ్మదేవి జాతర స్వర్ణోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే జాతరపై అన్ని శాఖల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈనెల 17నుంచి 25 వ తేదీ వరకు నిర్వహించనున్న జాతర స్వర్ణోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని, అధికారులు జాతరలో అవసరమయ్యే అన్ని వసతులు కల్పించాలన్నారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా భక్తులతో పూజలందుకొంటున్న చిత్తారమ్మదేవి జాతరకు ప్రతియేట హైదరాబాద్ నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యం, లైటింగ్, టెంపరరీ టాయిలెట్స్ వంటి సదుపాయాలను ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. తొలుత ఆలయకమిటీ సభ్యులు, పురోహితులు ఎమ్మెల్యేకు మన స్వాగతం పలికారు. ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, దేవాలయ కమిటీ చైర్మన్ అంతయ్యగౌడ్, మున్సిపల్ ఉపకమిషనర్ మల్లారెడ్డి, జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు, జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, జీహెచ్ఎంసీ ఈఈ క్రిష్టప్ప, వివిధ శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మారిషస్ తెలుగు సంఘం ప్రతినిధులు

ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభం

హైదరాబాద్ సిటీ, జనవరి3(ఆంధ్రజ్యోతి): దేశ దేశాలలోని తెలుగు వారందరినీ ఒకే వేదికమీదకు తెచ్చింది ప్రపంచ తెలుగు సమాఖ్య. ఆ సంస్థ 12వ ద్వైవార్షికోత్సవ మహాసభలు శుక్రవారం నోవొటెల్‌లో ప్రారంభమయ్యాయి. అమెరికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, హాంకాంగ్, సింగపూర్, గల్ఫ్ దేశాల తెలుగు సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. మారిషస్, మలేషియా, మయన్మార్ తదితర దేశాల్లో రెండు శతాబ్దాల కిందట వలసవెళ్లిన వారి వారసులు విచ్చేశారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే వామనగుంటలు, అష్టాచెమ్మ, వైకుంఠపాళి తదితర ఆటలు, బొమ్మల కొలువులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. శుక్రవారం మొదలైన ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలకు మారిషస్ నుంచి 23మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఆంగ్లేయుల పాలనలో సుమారు 1830లలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తదితర ప్రాంతాల నుంచి కొందరు మారిషస్‌కు కూలీలుగా వలస వెళ్లారు. వారందరి సంతతికి చెందిన నాలుగో తరం ఆ దేశంలో 50వేల మందికిపైగా ఉన్నట్లు మారిషస్ తెలుగు సంఘం ప్రతినిధి సింహాద్రి అచ్చయ్య తెలిపారు. భాద్రపద పాడ్యమి రోజు నుంచి 40రోజుల పాటు దుర్గాపూజ, గోవిందదీక్ష మా పూజాది కార్యక్రమాల్లో భాగం. శ్రీరామ నవమి, ఉగాది పండుగలు ఘనంగా జరుపుకుంటాం" అని మారిషస్ తెలుగు సంఘం అధ్యక్షుడు హెవిన్ గురయ్య 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేకంగా వివరించారు. 'మాకు కులాలంటే ఏమిటో తెలియదు. తెలిసిందల్లా తెలుగువారిమని మాత్రమే. తెలుగువారిగా మేమంతా కలిసున్నాం" అని మారిషస్‌లో తెలుగు బోధిస్తోన్న రాజవంతి పేర్కొన్నారు. ఆ దేశంలో 4లక్షల మందికిపైగా తెలుగువారు ఉన్నట్లు మలేషియా తెలుగు సంఘం సలహాదారు అచ్చయ్య కుమార్ రావు తెలిపారు. మలేషియాలోని తెలుగు జనాభాలో 30శాతంకుపైగా దళిత నేపథ్యం కలిగినవారే. పెళ్లిళ్లలోనూ కులాలను పట్టించుకోము. నూకాలమ్మ, పైడయ్య, తదితర దేవుళ్లను ఆరాధిస్తాం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని మా పూర్వీకుల మూలాలనూ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాం" అని అచ్చయ్యకుమార్ రావు చెప్పారు.నా పేరు వేమూరి రాజేష్. దుబాయ్ నుంచి ప్రత్యేకంగా వచ్చాను. తెలుగు సమాఖ్య మహాసభల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. అమెరికాకు ఏమాత్రం తీసిపోని విధంగా తెలుగునాట అత్యున్నత ప్రమాణాలతో నేత్రవైద్యాలయాన్ని నెలకొల్పడం చాలా గర్వంగా ఉందని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రుల వ్యవస్థాపకుడు డాక్టర్ గుళ్లపల్లి నాగేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో భారత్ బయోటెక్ చైర్మన్ కృష్ణ ఎల్లా, రెడ్డీస్ ల్యాబ్ ఎండీ జీవీ ప్రసాద్, గ్రాన్యూల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి, స్కైరూట్ ఎయిరోస్పేస్ వ్యవస్థాపకుడు పవన్‌కుమార్, ఐస్ప్రౌట్ వ్యవస్థాపకురాలు సుందరి పాటిబండ్ల తదితరలు పాల్గొని వారి వ్యాపార ప్రస్థానాన్ని వివరించారు. సమావేశానికి యార్లగడ్డ హరిశ్చంద్రప్రసాద్ సమన్వయ కర్తగా వ్యవహరించారు.

హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో జరిగిన దాడి

ఆకస్మికంగా జరిగింది కాదు: వక్తలు



మాట్లాడుతున్న సీనియర్ జర్నలిస్టు కె. శ్రీనివాస్

పంజాగుట్ట, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరంలో ఇటీవల జరిగిన పుస్తక ప్రదర్శనలో అనువాదకులు, సంపాదకులు, ప్రచురణకర్తల మీద జరిగిన దాడి ఆకస్మికంగా జరిగింది కాదు. తెలంగాణలో మత విద్వేషాలు సృష్టించి అధికారంలోకి రావాలనే పథకం ఉంది. మూక దాడి సంస్కృతి సమాజానికి ప్రమాదం. కుట్రపూరితంగా టార్గెట్‌గా చేసుకుని చేసే దాడులను కలిసి కట్టుగా ఎదుర్కొందామని' పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం, తెలంగాణ ఫర్ పీఏస్, యూనిటీ ఆధ్వర్యంలో 'పుస్తక రచన, ప్రచురణ, విక్రయాలపై మతోన్మాద శక్తుల దాడిని ఖండిద్దాం' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగింది. మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో జరిగిన సంఘటనలు ఆకస్మికంగా జరిగిన సంఘటన కాదని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన రక్షణలను మార్చడానికి ప్రయతించే శక్తులే భావప్రకటన స్వేచ్ఛ మీద దాడికి పూనుకుంటున్నాయని అన్నారు. సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక నిర్మాణాత్మకమైన కృషి జరగాలని, కవులు, రచయితలు, సంపాదకులు, సామాజిక కార్యకర్తలపై దాడి ఇది మొదటిది కాదు చివరిది కాదు అని, ఇప్పటి వరకు మూడు సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ఫాసిజం పునాదులు మనిషి భయంతో ఉంటాయని అన్నారు. అల్లం నారాయణ మాట్లాడుతూ వారికి ఒక్క దేవుడు లేడని, చాలా మంది దేవుళ్ళు ఉన్నారని, అయ్యప్ప కూడా వారి దేవుడు అయ్యాడని అన్నారు. నందిని సిధారెడ్డి మాట్లాడుతూ అస్థిత్వాల మధ్య చీలిక ఉండడంతో మనం బలహీనంగా కనబడుతున్నామని అన్నారు. రమా మేల్కొటే, వివిధ సంఘాల నాయకులు సజయ, వి.సంధ్య, సారా మాథ్యూ, కల్పనా కన్నాభిరామన్, తిరుణగిరి దేవకి దేవి, అరుణ తదితరులు మాట్లాడారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, కవులు, రచయితలు వి.ఎస్ బోస్, చూపు కాత్యాయని, సత్యవతి, కృష్ణ కుమారి, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, స్టాలిన్, కేవీఎల్, విబి జ్యోతి, జితిన్ కుమార్, శివలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నుమాయిష్ ద్వారా వచ్చే ఆదాయంతో

విద్యాసంస్థల సంఖ్యను పెంచాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్

అఫ్జల్‌గంజ్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): నుమాయిష్ ద్వారా వచ్చే ఆదాయంతో నిర్వహిస్తున్న విద్యాసంస్థల సంఖ్యను మరింత పెంచాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎగ్జిబిషన్ సొసైటీకి సూచించారు. శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన నుమాయిష్‌ను మంత్రి డి. శ్రీధర్‌బాబు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీ హనుమంతరావు (వీహెచ్)తో కలిసి బెలున్లు ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రస్తుతం ఇరవై విద్యాసంస్థలు కొనసాగుతుండగా వాటిని 30వరకు పెంచాలని కోరారు. అందుకు అవసరమయ్యే అనుమతులు, ఇతరాత్ర సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఎగ్జిబిషన్ స్థలం లీజు విషయమై ముఖ్యమంత్రితో మాట్లాడతానన్నారు. ఐటీ మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కమలానెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంజనీరింగ్ కాలేజీగా మార్చి అడ్మిషన్లు చేపడుతామన్నారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు, తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు కె.నిరంజన్, కార్యదర్శి బి.సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సింగిరెడ్డికి శుభాకాంక్షలు

కుత్బుల్లాపూర్, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డిని గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్‌కు చెందిన పార్టీ నాయకులు బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.